విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 16 డిసెంబర్ 2025

## పండించినపంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులమేరకు

# రైతులకు గిట్టుబాటు ధర అందించాలి

శింగనమల, డిసెంబర్ 15 (అనంత ప్రభ
సీపీఐ రైతుసంఘము అద్వర్యములో శింగనమల మండల తహశీల్దార్ కార్యాలయ-ంముదగ్గర సీపీఐమండల కార్యదర్శి
మధుయాదవ్ అద్వర్యములోనిరసన తధనంతరము మండల తహశీల్దార్ శే-షారెడ్డిగారికీ వినతిపత్రము ఇవ్వడముజరిగింది.
ఈ సంధర్భంగా జిల్లారైతుసంఘముఅద్యక్షులు
డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,

శింగనమల మండలము తోపాటు జిల్లావ్యాప్తంగా 18.35లక్షలఎకరాలలో వే-రుశనగ,పత్తి,వరి,మొక్కజోన్న, అముదము, అహర, వాణిజ్య, ఉద్యాన, పంటలు సాగుచేసినారు అని వ్యవసాయగణాంకాలు చెబుతున్నాయి కాని ఖరీఫ్ మాసములో విత్తునుండి సరిగావర్షాలుకురువక చీడపీడలతో పంటకాలము పూర్తీ అయికోతలు జరుగుతున్నాయి కాని అరకొరపండిన పంటలకు గిట్టుబాటు ధర పతనమయింది వేరుశనగ 35వేలునుండి 40వేలువరకు పెట్టుబడిపెడితే కేవలము ఎకరాకు రెండు, మూడుబస్తాలు దిగుబడివస్తే అదికూడ క్వింటా వేరుశనగ ధర 5వేలునుండి 6వేలు అడుగుతున్నారు మొక్కజొన్న పంట ఎకరాకి పెట్టుబడి 35,000 రూపాయలుసాగుఖర్చులుఅవుతున్నాయి నెల కిందట 2300రూ" ఉన్న మొక్కజొన్న క్వింటా ధర ఈరోజు 1700కు రావడం వలన ప్రభుత్వము ప్రకటించిన మద్దతు క్వింటా ధర 2300రాక రైతులు నష్టపోతున్నారు వ్యాపారస్తులు దళారులు కుమ్మకై అమాంతంగా రేట్లుతగ్గిస్తున్నారు అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500రూ" తోప్రభుత్వమే కొనుగోలు చేయాలి మరియు వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వేరుశనగ క్వింటా బస్తా 10,000రూ"తో కొనుగోలు చేయాలి అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుందిఅరటి, చీనీ ధరలకూడ పతనమయింది సాగుఖర్చులు అధిక దిక్కుతోచకరైతులు అప్పుల పాలై ఆత్మహత్యల చేసుకుంటున్నారు ,ఇప్పటికైనా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 12వేల రూపాయలతో కొనుగోలు చేయాలి రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకు ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలకు కనీసము 30శాతముబోనస్ తో ప్రభుత్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలని, ఇప్పటికే కేంద్రరాష్ట ప్రభుత్వాలు రైతులు అనంత జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకుండా తీవ్ర అన్యాయము చేశాయి, జిల్లావ్యాప్తంగా రోజురోజుకు రైతులు,కౌలురైతులుపంటలకుతెచ్చినఅప్పులు కట్టలేక పంటలకు ప్రభుత్వమునుండి గిట్టుభాటు ధర రాక,చేసిన అప్పులు నుండి ప్రయివేటు వ్యక్తుల వేదింపులు తట్టుకోలేక




మరోపక్కసహకార,వాణిజ్యభ్యాంకులు నోటీసులు ఇవ్వడమువలన రైతులు,కౌలురైతులు తీవ్రమనస్తాపముతో అత్మహత్యలు వైపుమళ్ళుతున్మారు వీటీని నివారించాలంటే రైతులు తీసుకున్న అన్ని ఋణాలను ఒకేసారి మాఫీచేసి తిరిగి క్రోత్త ఋణాలుఇవ్వాలి ,60సఃరాలునిండిన ప్రతిరైతుకు నెలకు10 వేలుపెన్సన్ అందించాలి, ఉచిత పంటల భీమా విధానాన్నితీసుకోచ్చి పంటల భీమా ప్రీమియాన్ని ప్రభుత్వ రంగ సంస్థలకే చెల్లించాలి, నకిలీవిత్తనాలు, నకిలీ పురుగు మందులు అమ్ముతున్న కంపెనీలపై షాపు యాజమాన్యలపై కఠిన చర్యలు తీసుకోని నష్టపోయిన రైతులకు పరిహారము ఇప్పించాలని,సేంద్రీయ వ్యవసాయానికి నిధులుపెంచి ప్రోత్సహకాలు ఇవ్వాలి,భూమిలేని నిరుపేదలకు ఓకోకుటుంబానికి రెండుహెక్టార్లు భూమిని భూపంఫిణీ ద్వారా ఇవ్వాలని అన్నదాత సుఖీభ.పి యం.కిసాన్ తో సంభందము లేకుండా ప్రతి పాసుపుస్తకానికి సంవత్సరానికి అ20వేలు అందించాలని,రైతులను, కౌలురైతులను అన్ని విధాలుగా ఆధుకోవాలని సీపీఐ రైతుసంఘము ద్వారాడిమాండ్ చేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు, చేనేత మధు, చికెన్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్షులు బయన్న, వ్యవసాయ కార్మికసంఘముమండల అధ్యక్షులు మునిస్వామి, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ,నారప్ప, మరియు రుప్లా నాయక్ ,నాగబయన్న జయరాం నాయక్, కోనప్ప, కిష్టా నాయక్, రమణయ్య, రవి రెడ్డి ,దుబ్బన్న, నాగమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా దర్భారును సద్వినియోగపర్చుకోండి.
## - ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
ప్రజా సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం రూపొందించిన ప్రజా దర్భారును సద్వినియోగపరుచుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నవించారు. రాయదుర్గం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి విజన్ 2047 కార్యాలయాన్ని ఏర్పాటు చేసి అందులో ఐదుగురు సిబ్బందిని నియమించారన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో వచ్చిన అర్జీలను ఈ ఐదుగురి సభ్యుల బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. ఆయా శాఖల అధికారులతో సమన్వయ పరుచుకుంటూ వేటిని పరిష్కరించారు..? వేటిని పరిష్కరించలేదు. ? అందుకు కారణాలను అన్వేషిస్తుందన్నారు. ఆన్లైన్లో ఎమ్మెల్యే కూడా పరిశీలించవచ్చన్నారు. తద్వారా యంత్రాంగం మరింత బాధ్యతగా, చురుగ్గా పనిచేస్తుందన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి వీలవుతోందని వివరించారు. రాయదుర్గం నియోజకవర్గం లో ఇప్పటివరకు నిర్వహించిన ప్రజాదర్బార్ లో 332 అర్జీలను తాను స్వీకరించినట్లు వెల్లడించారు. అందులో 141 ఫిర్యాదులను పరిష్కరించారని, మరో 189 వివిధ స్థాయిల్లో పరిశీలించడం జరుగుతుందన్నారు. వీటిలో 194 అర్జీలు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయన్నారు. ఎక్కువగా కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి భాగ పరిష్కారాలు, కొత్త పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు, సాగు హక్కు పట్టా, సర్వే హద్దులు గుర్తించడం తదితర అంశాలకు సంబంధించినవి వచ్చాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వీటి పరిష్కారానికి అగ్ర తాంబూలం ఇస్తోందన్నారు. క్రమ పద్ధతిలో సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ సిస్టం పని చేస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## పండించిన పంటలకు గిట్టుబాటుధర కల్పించి రైతులను ఆదుకోండి

ఆత్మకూరు, డిసెంబర్ 15 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయము నందు సిపిఐ నీళ్ళ పాల రామకృష్ణ, సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి ,కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,
సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి బండారు శివ, అద్వర్యములో రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించారంటూ సోమవారం రోజున తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా సీపీఐ రాప్తాడు నియోజకవర్గంసహాయ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి బండారి శివ మాట్లాడుతూ,
ఆత్మకూరు మండల వ్యాప్తంగా పత్తి,వేరుశనగ,మొక్కజోన్న అనేక రకమైన పంటలు సాగుచేయడముజరిగింది. పంటకాలము పూర్తీఅయి కోతలు జరుగుతున్నాయి కాని గిట్టుబాటుధర అయితే రైతులకు అందించడము లేదు,
వేరుశనగ 35వేలునుండి 40వేలువరకు పెట్టుబడి పెడితే కేవలము ఎకరాకు రెండు,మూడుబస్తాలు దిగుబడి వస్తే అదికూడ క్వింటా వేరుశనగ ధర 5వేలు నుండి 6వేలు అడుగుతున్నారు.
మొక్కజొన్న పంట ఎకరాకి పెట్టుబడి 35,000 రూపాయలు సాగు ఖర్చులు అవుతున్నాయని నెల కిందట 2300రూ" ఉన్న మొక్కజొన్న క్వింటా ధర ఈరోజు 1700కు రావడం వలన రైతులు నష్టపోతున్నారు.అ ధర కూడ రెండు నెలలు అప్పుగా రైతుల నుండి ప్రయివేటు వ్యాపారస్తులు కోనుగోలు చేస్తున్నారు. మరో సమస్య అమాంతంగా రేట్లు తగ్గిస్తున్నారని అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500రూ" తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మరియు వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వేరుశనగ క్వింటా బస్తా 10,000రూ"తో కొనుగోలు చేయాలిని అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుందిని సాగు ఖర్చులు



అధిక కావడంతో దిక్కుతోచక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల చేసుకుంటున్నారని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 12వేల రూపాయలతో కొనుగోలు చేయాలిని రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకు ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలకు కనీసము 30శాతము బోనస్ తో ప్రభుత-్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలని, ఇప్పటికైనాకేంద్రరాష్ట ప్రభుత్వాలురైతులుఅన్ని విధాలుగా రైతులను ఆదుకోవాలని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘము, కౌలు రైతు సంఘం ద్వారా
డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు.
ఈ కార్యక్రమములో సీపీఐనాయకులు, రైతు సంఘం మండల కార్యదర్శి పి రామాంజనేయులు, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, నల్లమ్మ, లక్ష్మీదేవి, కృష్ణమూర్తి ,గోపాల్ నాయక్, ఓబులే సు, తులసి నాయక్, సిపిఐ నాయకులు గోవిందు, తులసే నాయక్, నాగరాజు,
తధితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీలో అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి ప్రియాంక అనుదీప్

అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
అనంతపురం ఈరోజు వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి గారి అధ్యక్షతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి ప్రియాంక అనుదీప్ గారు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలు నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
అనంతపురం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్ మీదుగా బుక్కరాయసముద్రం (వైయస్సార్ విగ్రహం) వరకు కొనసాగింది. ప్రజలు, యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొనడంతో ఈ ర్యాలీ జన సందోహంగా మారింది.అనంతరం ప్రియాంక అనుదీప్ గారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మెడికల్ విద్యను పేద ప్రజలకు దూరం చేసే ఉద్దేశంతో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తోందని విమర్శించారు. దీని వల్ల నష్టపోయేది పేద మరియు మధ్యతరగతి విద్యార్థులేనని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఒక మెడికల్ సీటు ధర కోటి రూపాయలకు పైగా ఉందని, ఈ కూటమి ప్రభుత్వ నిర్ణయం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెడికల్ విద్య అందని ద్రాక్షలా మారుతుందని అన్నారు.



ఈ విధానాల కారణంగా విద్యార్థులు తీవ్రంగా వెనుకబడిపోతారని హెచ్చరించారు.ఈరోజు ప్రజలు, యువత స్వచ్ఛందంగా బైక్ ర్యాలీలో పాల్గొనడం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజల స్పందనను గమనించి తక్షణమే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ప్రజల తరఫున వైఎస్ఆర్సిపి మరింత బలమైన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, ప్రజలకు, యువతకు పార్టీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కై ధర్నా

శింగనమల, డిసెంబర్ 15 (అనంత ప్రభ
ఏపీ ప్రగతిశీల భావన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టియు భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కై పెండింగ్ క్లెయిమ్స్ అన్ని సమస్యలు పరిష్కరించాలని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పిఓసి సెస్ చట్టంతో పాటు 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 15న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రంలో ధర్నాలు చేపట్టడం జరిగింది చంద్రబాబు టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు అవుతున్న ఎన్నికలకు ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీల ఒక్క హామీ కూడా నేటికీ అమలు చేయలేదు అలాగే సంక్షేమ బోర్డు పున నిర్మాణం చేసినా అందులో ఇతర భవన నిర్మాణ కార్మిక సంఘాలకు ప్రాతనిత్యం కల్పించలేదు టిడిపి నాయకులతో ఏర్పాటు చేసిన బిఓసి సంక్షేమ బోర్డు సభ్యులు పథకాల అమలపై దృష్టి పెట్టలేదు గత ఏడు సంవత్సరాలుగా నిలిచిపోయినటువంటి సంక్షేమ బోర్డును వెంటనే పునర్దరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ ప్రభుత్వానికి ఆచరిస్తున్నాం ఇట్లు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు అన్న అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ అలాగే అఖిల భారత రైతు కూలి సంఘం కోడేరు మండలం కోశాధికారి రాయుడు అలాగే




సింగనమల మండలం అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యుడు తరిమెల రామాంజనేయులు గుంతకల్లు డివిజన్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు పామిడి మండలం నుంచి రంగనాయకులు వెంకటేశులు గుత్తి మండలం నుంచి మల్లీ రమేష్ జక్కన్న నార్పల మండలం నుంచి ఆదినారాయణ నాగముని పి డి ఎస్ జిల్లా కార్యదర్శి వీరేంద్ర పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీరనారప్ప పిఓడబ్ల్యూ మహిళా సంఘం సుశీలమ్మ సరోజమ్మ రమాదేవి లక్ష్మీదేవి తదితరు పాల్గొనడం జరిగింది రామయ్య కాలనీ నుంచి ఎస్ఎం భాష షేక్ మున్నా కుడేరు సంజప్ప రాజేష్

## జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన సమావేశ భవనం నందు శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి

అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
ఉక్కు మనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన సమావేశ భవనం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ మరియు శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్య సమ-రయోధుడు మరియు స్వాతంత్ర్యానంతరం 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశ ఐక్యతకు కృషి చేశారు, అందుకే ఆయనను "భారత ఉక్కు మనిషి"గా పిలుస్తారని తెలియజేశ-ారు. అదేవిధంగా తెలుగు ప్రజల ఆత్మగౌరవం



కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసి, ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిపెట్టిన మహా పురుషుడు అమ-రజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారని, అలాంటి గొప్ప దార్శనికుల వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్పూర్తిని నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివ శంకర్ గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.వెంకట సుబ్బయ్య గారు మరియు జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

## పల్స్ పోలియో కార్యక్రమంపై అధికారుల సమావేశం



యాడికి, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై మండల టాస్క్ ఫోర్స్ సమావేశం యాడికి మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు పాల్గొని, ఈ నెల 21వ తేదీన జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, పీహెచ్ఎన్ శోభకుమారి, యాడికి మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్‌తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



యాడికి, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి యాడికి ఆర్యవైశ్య యువజన సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘ సభ్యులు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి, తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిపెట్టిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు గారని కొనియాడారు. అలాంటి గొప్ప దార్శనికుడి వర్ధంతి సందర్భంగా ఆయన పోరాట స్ఫూర్తిని నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగవరం పవన్ కుమార్, జీఎస్టీ రవితేజ, మద్దాల విశ్వనాథ్, కేదార్ సాయి తదితర ఆర్యవైశ్య యువజన సంఘ సభ్యులు పాల్గొన్నార

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. భీమునిపల్లి కొండారెడ్డి భార్య లక్ష్మీదేవి 14వ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## వైఎస్సార్‌సీపీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎస్ ఇ సి మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన సందర్భంగా సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సేకరించిన సంతకాల ప్రతులతో అనంతపురం రెండో రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ప్రారంభమైన బైకు ర్యాలీ బుక్కరాయసముద్రంలోని దివంగత నేత డాక్టర్ వైయస్సార్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామ్మోహన్, పామిశెట్టి నాగరాజు, వార్డు సభ్యులు గజ్జి బాల పెద్దయ్య పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు పొంతలకిట్టయ్య, నాగప్రసాద్, చిట్టెంరెడ్డి బాల్ రెడ్డి, రామేశ్వర రెడ్డి, కోట చౌదరి, రాముడు, శివయ్య, రామాంజి, కిట్టు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలు మారాలి



అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ

అనంతపురం యమ్. జి. కాలనీ (ఒక్కటవ డివిజన్ )వై. ఎస్. ఆర్. పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వం అవలంభించిన మెడికల్ ప్రైవేట్ కాలేజీ లకు వ్యతిరేకంగా ఈరోజు కొట్టి సంతాకాల సేకరణ కార్యక్రమం లో అనంతపురం నియోజకవర్గం వై. ఎస్. ఆర్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ లో పాలుగోన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలనుండి విద్య వైద్యం పైన చిన్న చూపు చూడడం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన మెడికల్ కాలేజ్ ను ప్రైవేట్ పరం చేయడం విద్యార్థుల జీవితలతో ఆడుకుంటున్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు తమ పిల్లల బౌష్యత్ కోసం కోటి సంతకాలు చేసి రాష్ట్ర గవర్నర్కు పంపడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం పైన ఇప్పటికి అయినా రాష్ట్ర ప్రజాస్పందన చూసి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజ్లను ఆంధ్రప్రదేశ్ గౌర్నమెంట్ ఆదేశాల పాటించాలని విద్యార్థులకు తమ విద్య ను ప్రైవేట్ పరం చేయరాదు అంటూ పత్రిక ముకంగా తెలిపారు. ఈ సమావేశం లో వై. ఎస్. ఆర్. పార్టీ నాయకులు లాలు, రాజకుమార్ హనుమంతు, బసవరాజు వీరా ఇతర విద్యార్థి విభాగం నాయకులు పాలుగోన్నారు.

## పంటలకు మద్దతు ధరలతో ప్రభుత్వ కొనుగోలుకు డిమాండ్



యాడికి, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ నేతృత్వంలో రైతు సంఘాలు సోమవారం యాడికి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న, పత్తి, అరటి వంటి పంటలను కేంద్ర మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించి కొనుగోలు చేయాలి. అయితే ప్రభుత్వం ప్రకటించిన 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రక్రియ విఫలమవుతోందని, రైతులు తక్కువ ధరకు పంటలు అమ్మి నష్టపోతున్నారని ఆయన అన్నారు. మొక్కజొన్నకు క్వింటాకు రూ.2400 మద్దతు ధర ఉన్నా మార్కెట్‌లో రూ.1600 నుండి 1700కే కొనుగోలు జరుగుతుందని, పత్తి రైతులు ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వల్ల నష్టపోతున్నారని వివరించారు. రాయలసీమలో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అరటి రైతులు తీవ్ర నష్టాలకు లోనవుతున్నారు. మొంథా తుఫాను కారణంగా వచ్చే నష్టానికి సరైన పరిహారం అందకపోవడం మొదలైన సమస్యలు ఉన్నాయని తెలిపారు. రైతు సంఘాలు వినతిపత్రంలో ప్రధాన డిమాండ్లుగా మద్దతు ధరల కొనుగోలు, భూమిలేని కౌలు రైతులకు సంక్షేమ పథకాల అమలు, అరటి, నిమ్మ, బత్తాయి రైతుల ఆదరణ, పంటల భీమా ఉచిత అమలు, వ్యవసాయ రుణ మాఫీ, రైతు వ్యతిరేక చట్టాల ఉపసంహరణలను కోరాయి.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరాములు, వద్దే రాముడు, బండారు రాఘవ, కుల్లాయి రెడ్డి, నబి రసూల్, గరిడీ శివన్న, సుబ్బారావు పాల్గొన్నారు

## నిట్టూరు గ్రామములో రస్తా వివాదము




యాడికి, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

జిల్లా కలెక్టర్ అనంతపురము వారి ఆదేశాల మేరకు యాడికి మండలం 23/2 నిట్టూరు గ్రామానికి చెందిన ముట్టె రామచంద్ర దాఖలు చేసిన రస్తా సమస్యపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. 23/2 నిట్టూరు గ్రామం సర్వే నంబర్లు 138, 139, 140, 143 మరియు 144లో ఉన్న తన భూములకు సర్వే నెం.151 గుండా వెళ్లే రస్తాను ఉపయోగించుకోకుండా కొత్తమిద్దె కంబన్న అడ్డుపడుతున్నారని శ్రీ ముట్టె రామచంద్ర ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. ఈ నేపథ్యంలో తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల పదవ తేదీన మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వీఆర్వో మరియు గ్రామ సర్వేయర్‌లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. పరిశీలన అనంతరం ఈజ్‌మెంట్ చట్టం ప్రకారం అర్జీదారు పేర్కొన్న సర్వే నెంబర్లకు అనుభవ రస్తాను సర్వే నెం.151 గుండా ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. అయితే, ఈ రస్తాను అర్జీదారుడైన శ్రీ ముట్టె రామచంద్ర సమ్మతించకుండా, పొలం మధ్యభాగంలో ల్యాండ్ కొనుగోలు చేసి కొత్తగా రస్తా ఏర్పాటు చేయాలని కోరుతూ నిరాకరించినట్లు తహశీల్దార్ వెల్లడించారు. ఈ వ్యవహారంపై తదుపరి చర్యలు నిబంధనల మేరకు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కై ధర్నా




శింగనమల, డిసెంబర్ 15 (అనంత ప్రభ

ఏపీ ప్రగతిశీల భావన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టియు భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కై పెండింగ్ క్లెయిమ్స్ అన్ని సమస్యలు పరిష్కరించాలని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పిఓసి సెస్ చట్టంతో పాటు 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 15న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రంలో ధర్నాలు చేపట్టడం జరిగింది చంద్రబాబు టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు అవుతున్న ఎన్నికలకు ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీల ఒక్క హామీ కూడా నేటికీ అమలు చేయలేదు అలాగే సంక్షేమ బోర్డు పున నిర్మాణం చేసినా అందులో ఇతర భవన నిర్మాణ కార్మిక సంఘాలకు ప్రాతనిత్యం కల్పించలేదు టిడిపి నాయకులతో ఏర్పాటు చేసిన బిఓసి సంక్షేమ బోర్డు సభ్యులు పథకాల అమలపై దృష్టి పెట్టలేదు గత ఏడు సంవత్సరాలుగా నిలిచిపోయినటువంటి సంక్షేమ బోర్డును వెంటనే పునర్దరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఈ ప్రభుత్వానికి ఆచరిస్తున్నాం ఇట్లు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు అన్న అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా సం-

-యు కార్యదర్శి కృష్ణ అలాగే అఖిల భారత రైతు కూలి సంఘం కోడేరు మండలం కోశాధికారి రాయుడు అలాగే సింగనమల మండలం అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీ సభ్యుడు తరిమెల రామాంజనేయులు గుంతకల్లు డివిజన్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు పామిడి మండలం నుంచి రంగనాయకులు వెంకటేశులు గుత్తి మండలం నుంచి మల్లీ రమేష్ జక్కన్న నార్పల మండలం నుంచి ఆదినారాయణ నాగముని పి డి ఎస్ జిల్లా కార్యదర్శి వీరేంద్ర పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీరనారప్ప పిఓడబ్ల్యూ మహిళా సంఘం సుశీలమ్మ సం-

-జమ్మ రమాదేవి లక్ష్మీదేవి తదితరు పాల్గొనడం జరిగింది రామయ్య కాలనీ నుంచి ఎస్ఎం భాష షేక్ మున్నా కుడేరు సంజప్ప రాజేష్

## జిల్లా జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్



అనంత, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఈ. భీమారావు ఆదేశాల మేరకు సోమవారం రోజున జిల్లా జైలును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలకు అందుతున్న వసతులు గురించి మరియు వారికి ఉచిత సేవలు గురించి విచారించారు. ముద్దాయిల వసతి గృహాలు, వంటగది మరుగుదొడ్లు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి జెలి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి సీపీఐ



కూడేరు, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని కూడేరు మండలం తుఫాన్ వల్ల నష్టపోయిన రైతంగాన్ని ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘము మండల కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. సోమవారం కూడేరు లోని తహసీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ

రైతులు పండించిన వరి మొక్కజొన్న పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు అశ్వర్తమ్మ, చోళసముద్రం, ఈశ్వరమ్మ. రామలక్ష్మి అదేమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండండి




కూడేరు, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల అదనపు సిబ్బందిని నియమించుకోలేకపోవడం వల్ల ప్రజలు పలు సమస్యల ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అప్పుడే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉండవు. కానీ కూడేరు మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయంలో అధికారుల కొరత వెంటాడుతున్నది. ముఖ్యమైన శాఖల అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు వాపోతున్నారు.

## విద్యార్థులకు ఐకాన్ మోడల్ పేపర్స్ పంపిణీ



యాడికి, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నూరు మంది విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం 40 వేలు విలువ చేసే అన్ని తరగతుల మోడల్ పేపర్లను తాడిపత్రి టంగుటూరి జువెలర్స్ యజమాని టంగుటూరి కృష్ణమోహన్ విద్యార్థులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు విన్నపం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. మోడల్ పేపర్లు అందుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది దాత టంగుటూరి కృష్ణమోహన్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన తాడపత్రి విద్యార్థిని మౌనిక



యాడికి, డిసెంబర్ 15 (అనంత ప్రభ)

తాడిపత్రి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న పోతుల మౌనిక నిన్న నిర్వహించిన జాతీయస్థాయి వాక్ రన్నింగ్ పోటీల్లో పాల్గొని 28వ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా మొత్తం 48 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన మౌనిక జాతీయ స్థాయిలో 28వ స్థానం సాధించడం అభినందనీయమని పీటీ రాజమ్మ, జిల్లా మేనేజర్ చల్ల ఓబులేసు పేర్కొన్నారు. మౌనిక ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేస్తూ, రాబోయే జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఆమె మరింత మెరుగైన ప్రతిభ చూపి ముందుకు వెళ్లగలదన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మౌనికను పాఠశాల సిబ్బంది, సహ విద్యార్థులు అభినందించగా, భవిష్యత్తులో ఆమె జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

AP 4PG 16 12 2025 tuesday qxp_Layout 1 16-12-2025 08:08 AM Page 3



## ప్రజల సమస్యలకు చట్టబద్ధ పరిష్కారం అందించడమే లక్ష్యంగా కృషి చేయండి




అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లోకి వచ్చే ప్రతి పిటీషన్‌ను విచారించి తక్షణమే పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 96 ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ గారు మాట్లాడారు. సమన్వయం చేసి చట్టపరంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల్లో భార్యాభర్తల మధ్య వివాదాలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ శ్రీ ఎస్. మహబూబ్ బాషా గారు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు

## బైక్ ర్యాలీలో హోరెత్తిన 'అనంత'



అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా హోరెత్తిన అనంతపురం
వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో భారీ బైక్ ర్యాలీ
ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి (గుంతకల్లు), మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు.
వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు కొనసాగిన బైక్ ర్యాలీ
కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తిన వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు
అనంతపురం జిల్లాలో సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులను ప్రత్యేక వాహనంలో ఉంచి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి తరలింపు

## కదం తొక్కిన 'అనంత'



అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా హోరెత్తిన అనంతపురం
భారీ బైక్ ర్యాలీతో కదం తొక్కిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు కొనసాగిన బైక్ ర్యాలీ

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కి ఘనంగా నివాళి




అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
అనంతపురం అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా టవర్ క్లాక్ వద్ద వున్న పొట్టి శ్రీరాములు విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పళ్ళవి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు సరిపూటి రమణ నారాయణ స్వామి యాదవ్ రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేష్ క్లస్టర్ ఇంచార్జ్ లు రఘు కేశవ నాయుడు హొన్నూర్ శ్రీధర్ కో క్లస్టర్ నాయడమ్మ మాజీ కార్పొరేటర్ చంద్ర మౌళి సీనియర్ నాయకులు మణికంత బాబు జిల్లా మైనారిటీ అధికార ప్రతినిధి రజాక్ టి యన్ టి యు సి నగర అధ్యక్షులు పూలబాషా గోవింద్ బాబ్జి శివ నాగార్జున మార్కెట్ హనుమాన్ గుడిపూటీ శీన కలందర్ తదితరులు ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు బాషా రాష్ట్రము గా ఆంధ్ర రాష్ట్ర అవతరణ కు ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమరజీవి అని కొనియాడారు

## డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి



అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసినటువంటి శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా జిల్లా వైద్య మరి ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగ శేషు భూషణ్ రెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు హెచ్ఈఈ వో త్యాగరాజు పీఎంఓ నాగన్న ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## తోపుడు బండ్ల వ్యాపారం చేసుకొనే వారిపై కనికరం చూపాలి



అనంతపురం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
అనంతపురం 17వ డివిజన్లో కోర్టు రోడ్డులో గత 35 సంవత్సరాల నుండి తోపుడు బండ్ల పై పండ్ల వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తూ వున్నాము కోర్టు రోడ్డులో ఫ్లైఓవర్ బ్రిడ్జ్ క్రింద కొద్దిగా స్థలం ఉన్నది కావున మా తోపుడు బండ్లు పెట్టు కోవడానికి ఆ స్థలం ఫ్రూట్ మార్కెట్ కింద మాకు కేటా యింస్తారని గౌరవనీయులైన అనంతపురం అర్బన్ శాసనసభ్యులు శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారికి మరియు నగర పాలక సంస్థ కమీషనర్ గారికి అర్జీ ఇవ్వడం జరిగింది. 17వ డివిజన్లలో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే సార్ వచ్చినప్పుడు ఆ స్థలం చూపించడం జరిగింది ఆ స్థలం చూసి మీకు తప్పకుండా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ ఇన్చార్జ్ మణికంతబాబు. క్లస్టర్ ఇన్చార్జులు సరిపూటి రమణ. పోట్లూరి కేశవ్ నాయుడు. జిల్లా అధికార ప్రతినిధి నారాయణ స్వామి యాదవ్. టిఎన్ టీయుసి నగర అధ్యక్షులు పూల బాషా చెర్లోపల్లి రామకృష్ణ. మరియు తోపుడు బండ్లు వ్యాపారులు పాల్గొనడం జరిగింది.

## రాయదుర్గం సమగ్రాభివృద్ధికి కృషి
## ప్రజలను నొప్పించేలా ఏపని చేయం. పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కాలవ భరోసా.

రాయదుర్గం, డిసెంబర్ 15 (అనంత ప్రభ
అభివృద్ధి చెందిన ఇతర మున్సిపాలిటీలతో సమానంగా రాయదుర్గాన్ని అన్ని విధాల ముందుకు నడిపిస్తామని పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ ఉన్నతీకరణతో ప్రజలపై ఎలాంటి పన్నుల భారం పడదని స్పష్టం చేశారు. ప్రజలను నొప్పించే ఏ పని తాను చేయనని హామీ ఇచ్చారు. రాయదుర్గం మున్సిపాలిటీలో చెత్త తొలగింపునకు కొత్తగా మంజూరైన రెండు ట్రాక్టర్లను సోమవారం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయదుర్గం ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయల కల్పన కోసం ఉపయోగిస్తానన్నారు. రాయదుర్గం మున్సిపాలిటీ ఆదాయం తక్కువగా ఉన్నందున ఆశించిన స్థాయిలో అభివృద్ధి వీలుకావటం లేదన్నారు. దాంతో అదనపు నిధులను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నానన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి వివిధ పద్దుల ద్వారా అందుతున్న అభివృద్ధి నిధుల్లో కొంతైనా రాయదుర్గానికి తీసుకురావాలన్న గట్టి పట్టుదలతో పని చేస్తున్నానన్నారు. పట్టణ మౌలిక వసతుల




అభివృద్ధి నిధుల్లో రూ.50 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇదివరకే విన్నవించడం, ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఇటీవల రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిసి రాయదుర్గం అభివృద్ధికి సంబంధించిన అంశంపై చర్చించానన్నారు. కొత్తగా మురికి కాలువల ఏర్పాటుకు రూ.23 కోట్ల మంజూరుకు ఆయన హామీ ఇచ్చారన్నారు. అమృత్ పథకం ద్వారా తాగునీటి సౌకర్యాలు విస్తృత పరచడానికి రూ.78 కోట్లతో త్వరలో టెండర్లు కూడా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఆరు తాగునీటి ట్యాంకుల నిర్మాణంతో పాటు రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతాల్లో ఆరువేల కొత్త కొళాయి కనెక్షన్లు ఇవ్వడానికి మార్గం సుగుమవుతుందన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల కల్పన నిధుల నుండి మూడు దశల్లో నిధులు సమకూర్చుకోవడానికి వీలుగా సమగ్ర ప్రతిపాదనలు సమర్పించామన్నారు. రాబోయే మూడున్నర ఏళ్లలో కనీసం రూ.100 కోట్లు మున్సిపాలిటీలో ఖర్చుపెట్టి రాయదుర్గాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. ఈ ఏడాది రూ.2.30కోట్లతో పట్టణంలో వివిధ రకాల పనులు ప్రారంభించామన్నారు. అందులో దాదాపు 50% ఇప్పటికే పూర్తి చేసుకోగలిగామని పేర్కొన్నారు. ఏ ఒక్క అవకాశన్నీ వదలకుండా ఎక్కడ వీలైతే అక్కడ నుండి నిధులు సమీకరించి రాయదుర్గం పట్టణాన్ని అన్ని మున్సిపాలిటీలతో సమానంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. పట్టణ ప్రజలు తమ పిల్లాపాపాలతో ఆనందంగా ఉండాలన్నదే తన ఆశ, ఆకాంక్షని కాలవ స్పష్టం చేశారు.

అసత్యాలను నమ్మకండి... ప్రజలకు నొప్పించే ఏ పని చేయను.

రాయదుర్గం మున్సిపాలిటీ గ్రేడ్ 2 నుండి గ్రేడ్ వన్ కు ఇటీవల ఉన్నతీకరణ చేయడం జరిగిందన్నారు. దానివల్ల పట్టణ అభివృద్ధితోపాటు మౌలిక వసతులు కల్పనకు అదనపు నిధులు పొందటానికి వీలవుతుందన్నారు. అయితే ప్రజలపై ఎలాంటి పన్నుల భారం పడదని స్పష్టం చేశారు. కొంతమంది ఉన్నతీకరణ వల్ల పన్నులు పెరుగుతాయని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలకు నొప్పి చేకూర్చే ఏలాంటి పనులు తాము చేయమని హామీ ఇచ్చారు. పన్నుల పెంపు అన్నది భూముల, స్థలాల విలువ పెరగడం వల్ల జరుగుతుంది మినహా మున్సిపాలిటీ ఉన్నతికరణ వల్ల కాదని వివరించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఇచ్చే మార్కెట్ విలువ ఆధారంగా పన్నుల హెచ్చుతగ్గులు ఆధారపడి ఉంటుందని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ట%శీ%కశాల హనుమంతు, పోరాళ్ల పురుషోత్తం, పసుపులేటి నాగరాజు, గాజుల వెంకటేశులు, ప్రశాంతి, బండి భారతి, తిప్పయ్య, కడ్డిపూడి మహబూబ్ బాషా, అగ్రహారం కిరణ్, ఇనాయత్, పైతోట రామంజి తదితరులు పాల్గొన్నారు.







## నోటి పూతతో బాధపడుతున్నారా..? ఈ టిప్స్ ఫాలో అయితే త్వరగా తగ్గుతాయ్..!



చాలా మంది నోటి అల్సర్లతో ఇబ్బందిపడుతూ ఉంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. శరీరంలో వేడి ఎక్కువ అవ్వడం, అధిక ఒత్తిడికి గురవడం, డీహైడ్రేషన్, నిద్రలేమి, విటమిన్ బి12, సి లోపం, వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణంగా నోటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నోటి పూత నోటి లోపల, చిగుళ్ల అడుగుభాగం, బుగ్గలు, పెదవులు, నాలకపై కూడా వస్తూ ఉంటుంది. నోటు పూత ప్రాణాంతకం కానప్పటికీ.. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. నోటి పూత ఉంటే..కనీసం లిక్విడ్ ఫుడ్ తీసుకోవడానికీ కష్టంగా ఉంటుంది. కొన్ని ఇంటి చిట్కాలతో నోటి పూతను సులభంగా తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

తేనె..
నోటి ఆల్సర్లను తగ్గించడానికి తేనె ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. నోటి పూత ఉన్నచోట తేనె రాయండి. తేనెలోని యాంటీమైక్రోబియల్ గుణాలు బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. తేనెలోని పోషకాలు.. సహజగుణాలు నోటి లోపల తేమ ఉండేలా చేసి, అల్సర్ల వల్ల పొడిబారిన చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తాయి. తేనెలో చిటికెడు పసుపు కలిపి అప్లై చేస్తే.. మీకు మరింత త్వరగా రిజల్ట్స్ వస్తాయి.

కలబంద..

మన చర్మానికి కలబంద వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. నోటి పూతను తగ్గించడానికి కలబంద సమర్థవంతంగా పని చేస్తుంది. మీరు నోటి పూతతో బాధపడుతుంటే.. తాజా కలబంద గుజ్జును వాటిపై అప్లై చేయండి. కలబందలోని యాంటీసెప్టిక్ గుణాలు.. నోటి అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం ఇస్తాయి.

గసగసాలు..
శరీరంలో వేడి పెరిగినా.. నోటి అల్సర్లు వస్తాయి. మన బాడీలో వేడిని తగ్గించడంలో గసగసాలు సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే త్వరగా తగ్గుతాయి.

నెయ్యి..
నెయ్యి వాపును తగ్గిస్తుంది, నోటి అల్సర్లతో బాధపడేవారికి.. నెయ్యి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీ వేలితో కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని అల్సర్‌లపై రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. రోజుకు ఒక్కసా=ౖనా ఇలా చేస్తే.. మీ త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది.
నమలడం వల్ల ఈ సమస్య దూరం అవుతుంది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?




కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్ధ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com